**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.28-02-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/249- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు వారి G.O.Rt.No.1728, Dt.29-11-2013 నందు రాజీవ్ ఆవాస్ యోజన పథకము క్రింద పైలట్ స్లమ్‌గా విజయవాడ నగర పరిధిలోగల NSC బోస్ నగర్ ప్రాంతములో గృహనిర్మాణము, మౌళిక సదుపాయములు అభివృద్ధి చేయుటకు రూ.7617.57 లక్షలు మంజూరు చేసియున్నారు. ఈ క్రింద పేర్కొన్న విధముగా ఫండింగ్ ప్యాట్రన్‌లో నిధులు మంజూరు చేసినారు.

| Sl. No. | Project Name | Project Cost | GoI Share | State Share | VMC Share | Beneficiary Contribution |
|---|---|---|---|---|---|---|
| 1 | Pilot project for in-situ up gradation of housing and infrastructure at NSC Bose Nagar Area, Vijayawada. | 7617.57 | 3628.36 | 1451.34 | 682.46 | 1855.41 |
| | **Total** | **7617.57** | **3628.36** | **1451.34** | **682.46** | **1855.41** |

దరిమిలా కమీషనరు, నగరపాలక సంస్థ వారి కోరిక మేరకు M.D., MEPMA వారు రూ.7617.57 లక్షలకు ప్రతిపాదన పంపగా ప్రభుత్వము వారు సదరు ప్రతిపాదనను పరిగణించి ఈ క్రింద పేర్కొన్న విధముగా ఫండింగ్ ప్యాట్రన్‌లో నిధులు మంజూరు చేసియున్నారు.

| Sl. No. | Project Component | Share of Project in Rs. Lakhs | | | | |
|---|---|---|---|---|---|---|
| | | GoI | State Government | ULB Share | Beneficiary Share | Total Project Cost |
| 1 | Housing (85 Nos.) in plot 12'x 28 – Duplex type @ Rs.4.33 Lakhs-25.08Sqm | 184.03 | 73.60 | 0.00 | 110.42 | 368.05 |
| **2** | Housing (1328Nos) in plot 12'x30'- Duplex type @ Rs.4.38 Lakhs - 25.08Sqm | 2908.32 | 1163.33 | 0.00 | 1744.99 | 5816.64 |
| **A** | **Sub Total - Housing** | **3092.35** | **1236.93** | **0.00** | **1855.41** | **6184.69** |
| 1 | Utility Infrastructure | 425.06 | 170.02 | 259.92 | 0.00 | 855.00 |
| 2 | Social Infrastructure | 39.77 | 15.91 | 23.87 | 0.00 | 79.53 |
| **B** | **Total Infrastructure** | **464.82** | **185.93** | **283.79** | **0.00** | **934.53** |
| **C** | **O&M Charges @ 2%** | 71.19 | 28.48 | 42.71 | 0.00 | 142.38 |
| 1 | Consultancy charges for DPR / TPQA / PMC @ 2% | 0.00 | 0.00 | 142.38 | 0.00 | 142.38 |
| 2 | Contingencies | 0.00 | 0.00 | 213.58 | 0.00 | 213.58 |
| D | Others | 0.00 | 0.00 | 355.96 | 0.00 | 355.96 |
| | **Grand Total (A+B+C+D)** | **3628.36** | **1451.34** | **682.46** | **1855.41** | **7617.57** |

అలాగే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి గైడ్ లైన్స్ ప్రకారము ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అక్కౌంట్స్ సపరేటుగా చూపించి ఎట్టి పరిస్థితులలోనూ ఫండ్స్ డైవర్టు కాకుండా చూడవలసినదిగా నగరపాలక సంస్థ కమీషనరుగారిని కోరుట జరిగినది.

అలాగే ఖర్చు వివరములు, ఆధికృత వినియోగ పత్రము మరియు నెలవారీ అభివృద్ధి నివేదికలు క్రమము తప్పకుండా M.D., MEPMA, Hyderabad వారికి పంపవలసినదిగా కోరియున్నారు.

కనుక, ప్రభుత్వము వారి G.O.Rt.No.1728, Dt.29-11-2013 ను కౌన్సిలు వారి సమాచారము కొరకు వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.E14-143155/2010)

2/250- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు వారి G.O.Rt.No.1729, Dt.29-11-2013 నందు రాజీవ్ ఆవాస్ యోజన పథకము క్రింద పైలట్ స్లమ్‌గా విజయవాడ నగర పరిధిలోగల పప్పుల మిల్లు ప్రాంతములో గృహనిర్మాణము, మౌళిక సదుపాయములు అభివృద్ధి చేయుటకు రూ.2013.42 లక్షలు మంజూరు చేసియున్నారు. ఈ క్రింద పేర్కొన్న విధముగా ఫండింగ్ ప్యాట్రన్‌లో నిధులు మంజూరు చేసినారు.

| Sl. No. | Project Name | Project Cost | GoI Share | State Share | VMC Share | Beneficiary Contribution |
|---|---|---|---|---|---|---|
| 1 | Pilot project for in-situ redevelopment of housing and infrastructure at Dhall Mill Area, Vijayawada | 2013.42 | 903.33 | 361.33 | 410.41 | 338.35 |
| | **Total** | **2013.42** | **903.33** | **361.33** | **410.41** | **338.35** |

దరిమిలా కమీషనరు, నగరపాలక సంస్థ వారి కోరిక మేరకు M.D., MEPMA వారు రూ.2013.42 లక్షలకు ప్రతిపాదన పంపగా ప్రభుత్వము వారు సదరు ప్రతిపాదనను పరిగణించి ఈ క్రింద పేర్కొన్న విధముగా ఫండింగ్ ప్యాట్రన్‌లో నిధులు మంజూరు చేసియున్నారు.

| Sl. No. | Project Component | Share of Project in Rs. Lakhs | | | | |
|---|---|---|---|---|---|---|
| | | **GoI** | **State Government** | **ULB Share** | **Beneficiary Share** | **Total Project Cost** |
| 1 | Construction of G+3 residential units @ Rs.3.71 Lakhs (Total 304 Units) with carpet area 25.08 Sqmt | 563.92 | 225.57 | 0.00 | 338.35 | 1127.84 |
| **A** | **Sub Total - Housing** | **563.92** | **225.57** | **0.00** | **338.35** | **1127.84** |
| 1 | Utility Infrastructure | 308.43 | 123.37 | 212.04 | 0.00 | 643.84 |
| 2 | Social Infrastructure | 13.00 | 5.20 | 7.81 | 0.00 | 26.01 |
| **B** | **Total Infrastructure** | **321.43** | **128.57** | **219.85** | **0.00** | **669.86** |
| **C** | **O&M Charges @ 2%** | **17.98** | **7.19** | **10.78** | **0.00** | **35.95** |
| 1 | Consultancy charges for DPR / TPQA / PMC @ 2% | 0.00 | 0.00 | 35.95 | 0.00 | 35.95 |
| 2 | Contingencies | 0.00 | 0.00 | 53.93 | 0.00 | 53.93 |
| 3 | Provision for tender premium @ 5% | 0.00 | 0.00 | 89.89 | 0.00 | 89.89 |
| **D** | **Sub Total Others** | **0.00** | **0.00** | **179.77** | **0.00** | **179.77** |
| | **Grand Total (A+B+C+D)** | **903.33** | **361.33** | **410.41** | **338.35** | **2013.42** |

అలాగే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి గైడ్ లైన్స్ ప్రకారము ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అక్కౌంట్స్ సపరేటుగా చూపించి ఎట్టి పరిస్థితులలోనూ ఫండ్స్ డైవర్టు కాకుండా చూడవలసినదిగా నగరపాలక సంస్థ కమీషనరుగారిని కోరుట జరిగినది.

అలాగే ఖర్చు వివరములు, ఆధికృత వినియోగ పత్రము మరియు నెలవారీ అభివృద్ధి నివేదికలు క్రమము తప్పకుండా M.D., MEPMA, Hyderabad వారికి పంపవలసినదిగా కోరియున్నారు.

కనుక, ప్రభుత్వము వారి G.O.Rt.No.1729, Dt.29-11-2013 ను కౌన్సిలు వారి సమాచారము కొరకు వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.E14-143155/2010)

3/251- విజయవాడ నగరపాలక సంస్థలో JNNURM-BSUP పథకము ద్వారా జక్కంపూడి హౌసింగ్ కాలనీలో నిర్మించిన స్కూలు నందు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి నిధుల నుండి సోలార్ పవర్‌ప్యాక్(40KW) ఏర్పాటు చేయుటకు Rs.50.50 లక్షలతో అంచనాలు తయారుచేసి ప్రాజెక్టు రిపోర్టు హడ్కోవారికి, లేఖ నెం.E3-135112/2013, dt.02.12.2013న ప్రతిపాదనలు పంపడమైనది.

హడ్కో వారు పై ప్రతిపాదనలు ఆమోదించుచూ లేఖ నెం.HUDCO/HRO/CSR/ VJMC/2014/2286, dt.10.01.2014 ద్వారా రూ.35.35 లక్షలు గ్రాంటు ఇన్ ఎయిడ్‌గా మంజూరు చేయుచూ, ముందుగా రూ.8.84 లక్షలు విడుదల చేయబడునని తెల్పినారు మరియు రూ.15.15లక్షలు (30%) మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (MNRE), భారత ప్రభుత్వము వారి నుండి సబ్సిడీగా పొందవలయునని సూచించియున్నారు. మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (MNRE) వారి ద్వారా విడుదల చేయబడు 30% సబ్సిడీ వచ్చు వరకు కార్పోరేషన్ ద్వారా భరించవలసియున్నది. హడ్కోద్వారా విడుదలచేయు గ్రాంటు ఇన్ ఎయిడ్ రూ.8.84 లక్షలు మరియు సాధారణ నిధుల నుండి రూ.15.15 లక్షలు ఖర్చుచేసి వాటి వివరములు పంపిన పిదవ, హడ్కోవారు విడుదల చేయవలసిన రూ.26.51 లక్షలు 2వ విడత గ్రాంటు ఇన్ ఎయిడ్ విడుదల చేయుదురు.

సాధారణ నిధుల నుండి ఖర్చుచేసిన రూ.15.15 లక్షలు మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (MNRE), భారత ప్రభుత్వం వారి రాష్ట అనుబంధ సంస్థ (NREDCAP) ద్వారా సబ్సిడీ పొందనగును.

ఈ పథకము నందు 40KW సామర్ద్యముకల సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేయుట జరుగును. దీనిద్వారా రోజుకు సగటున 180 నుండి 200 యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి అగును, దీనిద్వారా స్కూలు నందు వినియోగించు లైట్లు, ఫ్యానులు, కంప్యూటర్లు, మోటార్లకు అవసరమగు విద్యుత్ సమకూరును. కనుక విద్యుత్ సంస్థవారి నుండి విద్యుత్ వినియోగించవలసిన అవసరము ఉండదు. ఈ సోలార్ విద్యుత్ ప్లాంటుద్వారా ఉత్పత్తి అగు విద్యుత్ వలన ప్రస్తుత విద్యుత్ టారిఫ్ ప్రకారం 1 నెలకు సుమారు రూ.38,000/- ఖర్చు ఆదాఅగును.

ముందుగా రూ.15.15 లక్షలు సాధారణ నిధుల నుండి ఖర్చు చేసి, తదుపరి మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (MNRE), భారత ప్రభుత్వము వారి రాష్ట అనుబంధ సంస్థ (NREDCAP) ద్వారా సబ్సిడీ రూపములో అంతే మొత్తము పొందుటకు మరియు హడ్కోవారి ద్వారా మంజూరైన గ్రాంటు ఇన్ ఎయిడ్ రూ.35.35 లక్షలు కలపి మొత్తము రూ.50.50 లక్షలు అంచనా మంజూరు కొరకు కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E3-135112/13)

4/252- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని గుణదల R.S.No.71/1A, 2, 3, 4, 5, 73/1(P), 6, 74/2, 3, 82/1A,1B, 2, 83/1, 2, 3, 93/1, 2, 94/1A, 1B(Part), 2 ల నందు 56.63 ఎకరముల స్థలమును నగరపాలక సంస్థ ఉద్యోగులకు నగరపాలక సంస్థ వారు ఇళ్ల స్థలముల క్రింద కేటాయించినారు. ఇళ్ల స్థలము పొందిన సిబ్బంది సదరు స్థలములు రిజిస్ట్రేషను చేయించుకొన్నారు. ఆ విధముగా రిజిస్ట్రేషను కాబడిన స్థలముల నందు రోడ్లు, త్రాగునీరు, విద్యుచ్ఛక్తి, డ్రైన్లు మొదలగు మౌళిక సదుపాయములు కల్పించు నిమిత్తము ఇప్పటి వరకు రూ.6,45,76,070/-లు నగరపాలక సంస్థ ఉద్యోగులు నగరపాలక సంస్థ ఖజానాకు

జమచేసినారు. ఆ విధముగా జమ కాబడిన నిధుల నుండి అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు ఏమి ఖర్చు చేయలేదని కొంత మంది యూనియన్ నాయకులు గౌరవ లోకాయుక్త నందు పిటిషను సమర్పించినారు. అందుపై గౌరవ లోకాయుక్త వారు గుణదల ఏరియాలో ఉద్యోగులకు కేటాయించిన స్థలముల నందు ఇప్పటి వరకు చేసిన మౌళిక సదుపాయములు గురించిన వివరములు నాలుగు వారములలోగా సమర్పించని యెడల ది.20-12-2012న గౌరవ లోకాయుక్త వారి ముందు వ్యక్తిగతముగా హాజరు కావలసినదిగా ఆదేశించినారు. తదుపరి సమగ్ర నివేదిక ది.17-04-2014న గౌరవ లోకాయుక్త, ఆంధ్రప్రదేశ్ వారికి సమర్పించవలసినదిగా తెలియచేసినారు.

ఆ ప్రకారము స్థలములు పొందిన నగరపాలక సంస్థ సిబ్బంది మౌళిక సదుపాయములు ఏర్పాటు చేయు నిమిత్తము నగరపాలక సంస్థ ఖజానాకు ది.31-3-2013 వరకు జమ చేసిన మొత్తం రూ 6,45,76,070/-. సదరు మొత్తం నుండి గుణదల మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ నందు 2013-14 SSR రేట్ల ప్రకారము క్వారీ రబ్బీష్‌తో రోడ్లు వేయుటకు గాను మొత్తం రూ.1,91,70,000/-లకు అంచనాలు తయారు చేయడమైనది.

కావున గుణదల మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ లేఅవుట్ నందు నిలువ రోడ్లు, అడ్డ రోడ్లు 1 నుండి 41 వరకు క్వారీ రబ్బిష్ వేయుటకు రూ.191.70 లక్షలు అనుమతి మంజూరు చేయుటకు మరియు టెండరు పిలుచుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(Rc.EE3-2892/2006)

5/253 - విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు రిజల్యుషన్ నెంబరు:78, తేది.11-07-2011 నందు 2011-12 సంవత్సరమునకుగాను 13వ ఆర్ధిక సంఘము నిధులతో చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనులను ఆమెదించియున్నారు. తదుపరి ఆ పనులకు కమీషనరు, డైరక్టరు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మెమో నెం.6267/13వ ఆర్ధిక కమీషను/2010-11/ $H_1$ /200, తేది.05-08-2011 నందు ఆమోదమును ఇచ్చియున్నారు.

2011-12 సంవత్సరమునకు ప్రతిపాదించబడిన అభివృద్ధి పనుల యందు నైనవరం గేటు వద్ద రైల్వే ట్రాక్ క్రింద పుష్ త్రో పద్ధతితో 1000 యమ్.యమ్. వ్యాసము గల యమ్.ఎస్. కేసింగ్ పైపు ద్వారా "మార్కెటు యు.జి.డి స్కీమునకు సంబందించిన 600 యమ్.యమ్. వ్యాసముతో సివరేజ్ పంపింగ్ మెయిన్ వేయుటకు రూ.146.12 లక్షలతో అంచనాను ఆమోదించియున్నారు." చీఫ్ బ్రిడ్జి ఇంజనీరు, దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ వారి తనఖీ అనంతరము వారి చెప్పిన విధముగా ప్రతిపాదనలు సిద్ధము చేయుట జరిగినది. సదరు ప్రతిపాదనను లేఖ నెం.Rc.V1-139197/2011, dt.06-04-2013 ద్వారా ప్రభుత్వము వారికి రూ.146.12 లక్షలతో అంచనాలు పరిపాలన ఆమోదం కొరకు పంపుట జరిగినది. దీనిపై కమీషనరు మరియు డైరక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారి జ్ఞాపిక నెం.9881/ $K_2$ /2013, తేది.05-02-2014 నందు విజయవాడ నగరపాలక సంస్థ చట్టము 1981 యొక్క సవరించిన చట్టము సెక్షను 5 ఎ (iii) ను అనుసరించి తదుపరి చర్య తీసుకొనవలసినదిగా కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి సూచించినారు. సవరించిన చట్టం ప్రకారం రూ.2.0 కోట్ల అంచనా విలువ గల ప్రతిపాదనలకు పరిపాలన ఆమోదం ఇచ్చు అధికారములు కౌన్సిల్ వారికి కేటాయించడమైనది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ చట్టము 1981 సవరించిన సెక్షను 5 ఎ (iii) ప్రకారము 2011 - 12వ సంవత్సరమునకుగాను 13 వ ఆర్ధిక సంఘ నిధులతో తయారు చేసిన నైనవరం గేటు వద్ద రైల్వే ట్రాక్ క్రింద పుష్ త్రో పద్ధతితో 1000 యమ్.యమ్ వ్యాసము గల యమ్.ఎస్ కేసింగ్ పైపు ద్వారా "మార్కెటు యు.జి.డి స్కీమునకు 600 యమ్.యమ్. వ్యాసముతో సివరేజ్ పంపింగ్ మెయిన్ వేయుటకు తయారుచేసిన అంచనా విలువ రూ.146.12 లక్షలు కౌన్సిలు వారి పరిపాలనా ఆమోదము కొరకు ఉంచడమైనది. ఎన్నికల ప్రకటన ఏ సమయంలోనైన వచ్చే అవకాశం వున్న కారణంగా స్పెషల్ ఆఫీసరు వారు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి ముందస్తు పరిపాలనా ఆమోదము యిచ్చినారు. కావున టెండర్లు పిలుచుట జరిగింది. కౌన్సిలు వారి

ఆమోదమునకు లోబడి స్పెషల్ ఆఫీసరు గారు ముందుస్తుగా ఇచ్చిన పరిపాలనా ఆమోదమునకు రాటిఫికేషన్ కోరడమైనది. (ఆర్.సి.వి1-139197 / 2011)

6/254- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 5 యం.జి.డి., 16 యం.జి.డి., 8 యం.జి.డి., 11 యం.జి.డి., ప్లాంట్స్ నిర్వాహణ మరియు బూస్టర్స్, హెడ్ వాటర్ వర్క్సు నందు డ్రైనేజి పంపింగ్ స్టేషన్ మరియు త్రాగునీటి నాణ్యతను పరిశీలించుటకు అవసరమయిన శ్వాశత సిబ్బంది సరపడా లేనందున క్రింద తెలియజేయబడిన కాంట్రాక్టు లేబరు అవసరమై ఉన్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| ● హెడ్ వాటర్ వర్క్సు | - | స్కిల్డ్ లేబరు (డిప్లొమా) | - | 01 |
| | - | స్కిల్డ్ లేబరు (ఐ.టి.ఐ) | - | 26 |
| | - | అన్ స్కిల్డ్ లేబరు | - | 44 |
| | | మొత్తము | - | 71 |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లయి ఎగ్రిమెంటు 31.03.2014 తో ముగియనందున, ది.01.04.2014 నుండి 31.03.2015 వరకు అనగా ఒక సంవత్సరమునకు 71 మంది కాంట్రాక్టు లేబరు హెడ్ వాటర్ వర్క్సు మరియు బూస్టరు పంపులు నిర్వాహణ నిమిత్తం సప్లయి చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.84,60,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ6 - 106463/2014)

7/255- ది.07-12-2013వ తేదీన విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పి.డబ్ల్యు.డి. గ్రౌండ్స్ నందు పులిచింతల ప్రాజెక్టును ప్రారంభోత్సవము సందర్భముగా గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి గారి సభకు విచ్చేసిన ప్రజలకు తగు మంచి నీరు అందించుటకుగాను ఒక లక్ష వాటర్ ప్యాకెట్టులను అధికారుల ఆదేశముల మేరకు సప్లై చేయుట జరిగినది. లక్ష వాటర్ ప్యాకెట్లు, వాటర్ డ్రమ్ములు, వాటర్ ప్యాకెట్లు వేయుటకు, ఐస్ క్యూబ్‌లు మరియు లేబరును ఏర్పాటు చేయుటకు అయిన ఖర్చు మొత్తము రూ.85,000/- (అక్షరాలా యనభై ఐదు వేలు మాత్రము).

కావున, వాటర్ ప్యాకెట్లు, డ్రమ్ములు, ఐస్ క్యూబ్‌లు మరియు లేబరుకు అయిన ఖర్చు రూ.85,000/-లను ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(E.E.-3-157456/2013).

8/256- శ్రీ టి. బాలస్వామి, అడ్వకేటు గారిని విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమించుచూ జారీ చేసిన ప్రభుత్వము వారి G.O.Rt.No. 1883 Law (L4) Dept. తేది.18-10-02 ను రికార్డు చేయబడిన కౌన్సిలు వారి తీర్మానము నెం.10/164 తేది.28-3-13ను చదవడమైనది. శ్రీ టి. బాలస్వామి, అడ్వకేటు వారు ది. 16-3-13 తేదిన విజయవాడ నగరపాలక సంస్థ స్టాడింగ్ కౌన్సిల్‌గా చార్జ్ తీసుకొని ప్రతికేసుకు ఒక్కింటికి Rs. 6,000/- చొప్పున, ప్రతి లీగల్ ఒపీనియన్‌కు Rs. 1000/- చొప్పున మరియు అడ్మిషన్ స్టేజిలో పరిష్కరింపబడిన కేసు ఒక్కింటికి Rs. 5000/- చొప్పున చెల్లించవలసినదిగా ది. 4-6-13 తేది గల వారి లేఖలో కోరియున్నారు.

అందుపై సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచగా స్థాయి సంఘము వారి తీర్మానము నెం. 1405, తేది. 5-9-13 నందు ఉడా వారు, వారి స్టాండింగ్ కౌన్సిలు వారికి కేసు ఒక్కింటికి 4,000/- చొప్పున చెల్లించుచున్న విధముగా విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిలు వారికి కూడా Rs. 4,000/- చెల్లించుటకు తీర్మానించియున్నారు. మరియు కౌన్సిల్ తీర్మానము నెం. 253, తేది. 28-02-1998 ప్రకారము పెండింగ్‌లో వుండి తదుపరి పరిష్కరింపబడిన పాత కేసులకు ఒక్కింటికి Rs.1000/- చొప్పున చెల్లించుటకు ఆమోదించబడినది.

శ్రీ టి. బాలస్వామి, అడ్వకేటు మరియు స్టాండింగ్ కౌన్సిలు వారి ది. 6-2-2014 తేది లేఖ నందు స్టాండింగ్ కమిటీ వారు నిర్ణయించిన Rs. 4000/- లను రెండు విడతలుగా అనగా అడ్మిషన్ మరియు కౌంటర్ స్టేజి నందు Rs. 2500/- ను, కేసు పరిష్కరించబడిన పిదప Rs. 1500/- లును చెల్లించవలసినదిగా కోరియున్నారు.

అందుపై

1) ఒక్కొక్క క్రొత్త కేసునకు అడ్మిషన్ స్టేజిలో హాజరయి మరియు తదుపరి కౌంటరు దాఖలు చేసిన పిదప Rs. 2500/- చొప్పున మరియు కేసు పరిష్కరించబడిన పిదప Rs. 1500/- చొప్పున చెల్లించుటకును,

2) ఎడ్మిషన్ స్టేజిలో నగరపాలక సంస్థ తరపున హాజరయి నగరపాలక సంస్థకు అనుకూలముగా తీర్పు వచ్చిన కేసులకు పై నిర్దేశించిన రూ.2500/- చెల్లించుటకును, మరియు అడ్మిషన్ స్టేజిలో నగరపాలక సంస్థతరపున హాజరయి సంస్థకు ప్రతికూలముగా తీర్పు వచ్చిన కేసులకు పై నిర్ణయించబడిన రూ.2500/- లలో ఎంత ఫీజు చెల్లించవలెనో కేసు తీర్పును బట్టి కమీషనరు గారు తగు నిర్ణయము తీసుకొనుటకు గాను,

3) అంశము 1 లో తెలుపబడిన ఫీజులను ది. 16-3-2013 నుండి అనగా స్టాండింగ్ కౌన్సిల్ వారు చార్జీ తీసుకొనిన నాటి నుండి అమలుపరచుటకుఽగాను,

4) అంశము 2 లో తెలుపబడినటువంటి ఫీజులను కౌన్సిల్ తీర్మానము ఆమోదింపబడిన తేదినుండి అమలు పరుచుటకుగాను

పై విషయములను కౌన్సిల్ వారి ముందుంచుచూ శ్రీ టి. బాలస్వామి, అడ్వకేటు మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిలు, హైదరాబాదు వారికి పై తెలిపిన విధముగా ఫీజులు చెల్లించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.L3-137899/11).

9/257- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.వో.యం.యస్. నెం.33, ఫైనాన్సు (యఫ్.ఆర్-1) డిపార్టుమెంటు, తేది.04-02-2014 నందు, సీమాంధ్ర ప్రాంతములో ఆగష్టు నుండి అక్టోబరు-2013 వరకు సమ్మెలో పాల్గొనిన కాలమును ఆర్జితపు సెలవుగా పరిగణిస్తూ సమ్మె కాలమును క్రమబద్ధీకరించుటకు మరియు ఆర్జితపు సెలవు సరిపడనంత లేని ఉద్యోగులకు ముందుగా వారి ఖాతా నందు నిల్వలో గల ఆర్జితపు సెలవును మంజూరు చేసి మిగిలిన కాలమును భవిష్యత్తులో మంజూరుచేయబోవు ఆర్జితపు సెలవును మంజూరు చేసి రాబోవు కాలములో సదరు సెలవును మినహాయించవలసినదిగాను మరియు ది.13-08-2013 నాటికి సంవత్సర కాలములోపు పదవీ విరమణ చేయబోవు ఉద్యోగులకు సరిపడనంత ఆర్జితపు సెలవు వారి ఖాతాలో లేనియెడల, వారికి ముందుగా ఆర్జితపు సెలవు ఖాతా నందు నిల్వలో గల

ఆర్జితపు సెలవును మంజూరుచేసి మిగిలిన కాలమును అర్హత గల సెలవుగా మంజూరు చేయవలెనని, సదరు ఉత్తర్వులు ఆగష్టు నుండి అక్టోబరు - 2013 కాలములో సమ్మెలో పాల్గొనిన ఉద్యోగులకు వర్తించునని, టైమ్ స్కేలు నందు జీతము పొందుచూ ఆర్జితపు సెలవు మంజూరుకు అర్హత కలిగిన ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తించునని అందుకుగాను వారు తమ అంగీకారమును జి.ఓ.కు అనుబంధముగా జారీచేసిన నిర్ణీత నమూనాలో తెలిపిన విధముగా సమర్పించిన యెడల వారి సమ్మె కాలమును ఆర్జితపు సెలవుగా మంజూరుచేస్తూ క్రమబద్ధీకరించవచ్చునని షరతులు తెలిపినారు. అంతేకాకుండా, ఇంతకుముందు సమ్మెకాలమునకు సంబంధించి అడ్వాన్సుగా పొందిన మొత్తమును ఇప్పుడు చెల్లించబోవు సెలవు జీతము నుండి మినహాయించి మిగిలిన మొత్తమును చెల్లించవలెనని ఉత్తర్వులు జారీచేసియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు పాల్గొనిన సమ్మె కాలమునకు అడ్వాన్సు మంజూరు చేయుటకు ప్రభుత్వము వారు జారీచేసిన జి.వో.యం.యస్. నెం.298, ఫైనాన్సు (ఎ.& యల్) డిపార్టుమెంటు, తేది.29-10-2013ను అమలుపరుచుటకు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు వారు అనుమతించిన కౌన్సిలు వారి తీర్మానము నెం.243, తేది.23-01-2014ను చదవడమైనది. కానీ, సదరు అడ్వాన్సు మంజూరు చేయు లోపుగా సమ్మెకాలమును ఆర్జితపు సెలవుగా పరిగణిస్తూ క్రమబద్ధీకరించుటకు ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్.నెం.33, ఫైనాన్సు (యఫ్.ఆర్-1) డిపార్టుమెంటు, తేది.04-02-2014ను జారీచేసియున్నారు.

కావున, జి.వో.యం.యస్. నెం.33, ఫైనాన్సు (యఫ్.ఆర్-1) డిపార్టుమెంటు, తేది.04-02-2014ను రికార్డుచేయు నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.C1-127567/2011)

10/258- విజయవాడ నగరపాలక సంస్థలోని మూడు సర్కిల్స్ పరిధిలో అభివృద్ధి పనులు ముఖ్యముగా కొన్ని ప్రాంతములలోని రోడ్లు నిర్మించుటకు నగరపాలక సంస్థ నిధులు కొరతవలన గత కొన్ని సంవత్సరముల నుండి చేపట్టనందువలన ప్రజలు అసౌకర్యమునకు గురి అగుచున్నారు. సదరు ప్రభుత్వము G.O. Rt. No. 170 Planning (VII), dt. 10-02-2014 లో స్పెషల్ డవలప్‌మెంటు ఫండు ఒక్కొక్క నియోజక వర్గమునకు రూ.1 కోటి రూపాయిలు చొప్పున్న మొత్తం మూడు కోట్లు లతో మూడు నియోజకవర్గములలో అభివృద్ధి పనులు చేయు నిమిత్తము మంజూరు చేసినది. సదరు విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు మరియు పార్లమెంటు నియోజకవర్గముల అభివృద్ధి నిధులతో మంజూరు కాబడినవి మరియు అత్యవసర పనులు జనరల్ ఫండ్‌తో చేపట్టవలసియున్నది.

ఆర్.సి. నెం.17403 / 2011 / $B_3$, తేది. 31-10-2013 సర్క్యులరు నందు కమీషనరు మరియు డైరెక్టరు పురపాలక పరిపాలన వారు పురపాలక సంఘము లకు మంజూరు అయిన యస్.యఫ్.సి గ్రాంటు (2013-14) నుండి అర్జంటు పనులను త్వరితగతిన చేపట్టుటకు షార్టు టెండర్లు పిలవలసినదిగా తెలియజేసియున్నారు.

సదరు పై పేర్కొన్న ప్రభుత్వ నిధులు కొద్ది రోజుల క్రితమే మంజూరు కాబడి వున్నందున మరియు ప్రజల సౌకర్యార్ధము వెంటనే చేపట్టవలసి వున్నందున సదరు పై తెలిపిన నిధుల నుండి చేపట్టు పనులకు షార్టు టెండర్లు (7 రోజులు) ద్వారా టెండర్లు పిలుచుటకు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి స్పెషల్ ఆఫీసరు గారు ముందస్తుగా ఇచ్చిన పరిపాలనా మంజూరును రాటిఫికేషను కోరడమైనది. పనుల జాబితా పరిశీలనార్ధం జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ11-107781 / 2014)

11/259- శ్రీ మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ ఎం.ఎల్.ఏ., ది.31-01-2014 గల లేఖలో వడ్డెర సంఘం వారికి అజిత్‌సింగ్ నగర్‌లో ఎల్.పి.నెం.47/74లోని 513 చ.గ.ల స్థలము వేంకటేశ్వర స్వామి వారి గుడి నిర్మాణము నిమిత్తము కేటాయించినట్లు, అయితే విజయవాడ నగరపాలక సంస్థ వారు ప్రహరీ గోడ నిర్మాణము చేయుచున్నట్లు సదరు స్థలము వడ్డెర సంఘము వారికి కేటాయించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది, గతములో అధ్యక్షులు, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము, వడ్డెర సంఘం, విజయవాడ వారు అజిత్‌సింగ్‌నగర్‌లో కూడా హిందూ దేవాలయము లేనట్లు, క్రైస్తవులకు, మహమ్మదీయులకు ప్రార్థనా స్థలములు కేటాయించిన విధముగా హిందూ దేవాలయానికి కూడా అజిత్‌సింగ్‌నగర్‌లో 513 చ.గ.ల స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

అజిత్‌సింగ్ నగర్‌లోని ఎల్.పి. నెం.47/74లోని మొత్తము ట్రయాంగ్యులర్ స్థలము కమర్షియల్ ఉపయోగము నిమిత్తము మార్కు చేయబడినది. సదరు స్థలములో కొంత స్థలము చర్చి కొరకు కేటాయించబడినది. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము వారు కూడా రోడ్డు ప్రక్కన షెడ్డు నిర్మాణము చేసినట్లు, దీన్పై నిర్ణయము కొరకు నగర సమగ్ర అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశములో ఉంచగా, నగర సమగ్ర అభివృద్ధి కమిటీ వారు నెం.21, తేది: 21-09-1988లో అజిత్‌సింగ్ నగర్ లే-అవుట్ ప్లానులో 30 అడుగుల రోడ్డునకు ఉత్తరమున ఖాళీ స్థలము దేవాలయము నిర్మాణము నిమిత్తము వడ్డెర సంఘము వారికి షుమారు 500 చ.గ.ల స్థలము కేటాయించుటకు తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, ప్రస్తుతము తనిఖీ చేయగా, గ్రౌండు మీద 211.69 చ.గ.ల స్థలములో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గుడి నిర్మించియున్నారు. మిగిలిన స్థలమును లేఅవుట్ నెం.47/74 నందు కమర్షియల్ భూమిగా గుర్తించబడియున్నది.

కావున, అజిత్‌సింగ్ నగర్‌లోని ఎల్.పి. నెం.47/74లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గుడి నిర్మించియున్న స్థలములో 211.69 చ.గ.లు మాత్రమే వడ్డెర సంఘము వారికి కేటాయించుటకు మిగిలిన స్థలము కమర్షియల్‌గా గుర్తించబడినందున, భవిష్యత్తులో నగరపాలక సంస్థ కమర్షియల్ ఉపయోగము నిమిత్తము ఉపయోగించుటకు ఆ ప్రకారము గతములోని నగర సమగ్ర అభివృద్ధి ప్రత్యేక కమిటీ తీర్మానమును మార్పు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.జి3-20330/1988).

12/260- విజయవాడ పటమట పంట కాలువ రోడ్డు నుండి గురునానక్ నగర్ మెయిన్ రోడ్డునకు కలుపు 80 అడుగుల మాస్టరు ప్లాను రోడ్డు ఏర్పాటు చేయు నిమిత్తము శ్రీమతి యం.అమిత మరియు 8 మంది ఇతరులు వారికి చెందిన స్థలము 520 చ.గ.లు ఉచితముగా ఇచ్చుటకు మరియు 1560 చ.గ.లకు గాను నష్ట పరిహారముగా స్థల మార్పిడి చేయు పద్ధతి పై కౌన్సిలు తీర్మానము నెం: 265, తేది: 03-12-1998 అనుసరించి స్వాధీనము చేసుకొనడమైనది. భూమి యజమానులు గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో W.P.No: 20774/2010 గల దావాను నగరపాలక సంస్థ పై నష్టపరిహారము విషయము వేసినారు. సదరు దావా జరుగుతున్న సమయములో స్థల యజమానులతో ది.23-10-2010వ తేదీన జరిగిన సమావేశములో ఒక మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌నకు అంగీకరించడమైనది మరియు భూమి యజమానులకు ఇవ్వవలసిన 1560 చ.గ.ల స్థలము బదులు 1291.81 చ.గ.ల విస్తీర్ణము గల మూడు స్థలములుగా స్వాధీనము చేసి యున్నందున, కోర్టు వారు సదరు దావాలో ఒప్పంద పత్రము

నందలి అంశములు పూర్తి చేయు విషయమై పిటీషనుదారులకు స్వేచ్ఛను కల్పిస్తూ సదరు దావా డిస్పోస్ చేయడమైనది.

కాగా భూ యజమానులు, సదరు MoU నందు పేర్కొనబడిన అంశములు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, అప్పటి వరకూ వారి స్థలములో రోడ్డు వేయరాదని కోరుతూ, మరల W.P.No: 26742/2012 ద్వారా గౌరవనీయ హైకోర్టు నందు దావా వేసియున్నారు.

పిటీషనుదారులు కోరిన విధముగా సదరు విషయమును శాశ్వతముగా పరిష్కరించుటకు గాను, వారికి ఈ క్రింది తెలిపిన విధముగా TDR బాండ్లు మంజూరు చేయడమైనది.

1) 660.80 చ.గ.ల బాండు 1:2 నిష్పత్తిలో మార్కెట్టు విలువ తేడాల ప్రకారము మరియు స్థలము విస్తీర్ణము నందలి తేడాల ప్రకారము మంజూరు చేయడమైనది.

2) 540 చ.గ.ల బాండు 1:1 నిష్పత్తిలో భూమి యజమానులు మంజూరు కాబడిన ప్లానులో చూపిన అదనపు అంతస్తు నిర్మించనందున, మంజూరు చేయడమైనది.

కాగా సదరు బాండ్లు స్వీకరించిననూ, గౌరవనీయ హై కోర్టు నందు వేసిన దావా W.P.No: 26742/2012ను ఉపసంహరించుకొని యుండలేదు మరియు MOU నందలి మిగిలిన రెండు విషయములు అనగా భవన నిర్మాణ ఫీజులు వాపసు చేయుట మరియు సదరు రోడ్డునకు NSM & KPR రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరుచూ ది.08-01-2014న శ్రీ కె.పి.రావు, శ్రీమతి యం.అమిత మరియు ఇతరుల తరపున జి.పి.ఏ.హోల్డరు, శ్రీ కె.పి.రావు, విజయవాడ వారు అర్జీ దాఖలు చేసియున్నారు.

1) భవన నిర్మాణ ఫీజులు వాపసు చేయు విషయమై స్థాయీ సంఘము వారు అనుమతి కొరకు ప్రతిపాదనలు విడిగా సమర్పించబడినవి.

2) సదరు రోడ్డునకు నల్లూరి సరస్వతమ్మ మరియు కె.పి.రావు రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరిన అంశము పై సదరు MOU నందలి 10వ అయిటమ్ నందు ఫన్ టైమ్స్ రోడ్డునకు నల్లూరి సరస్వతమ్మ రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరబడినది. అందు పై పూర్వపు కౌన్సిలు తీర్మానములు పరిశీలించిన పిదప తగు చర్య తీసుకొనబడునని అంగీకరించబడినది.

పై రెండు అంశములు పరిష్కరించిన యెడల కోర్టులో పెండింగులో ఉన్న సదరు దావాను వెంటనే ఉపసంహరించుకొనుటకు సిద్ధముగా ఉన్నారని తెలియపరచియున్నారు.

కాగా, అర్జీదారులు తమ విలువైన స్థలమును రోడ్డు ఏర్పాటు నిమిత్తము కార్పొరేషనుకు స్వాధీనము చేసియున్నందున, ఈ క్రింది నిబంధనలతో సదరు రోడ్డుకు MoU ప్రకారము నల్లూరి సరస్వతమ్మ రోడ్డుగా నామకరణము చేయు విషయమై కౌన్సిలు వారి దృష్టికి ఉంచనగును.

1) అర్జీదారులు సదరు రోడ్డుకు స్థలము స్వాధీనము చేసిన విషయము మరియు నష్ట పరిహారము విషయమై ఏదేని కోర్టులలో ఉన్న అన్ని దావాలను ఉపసంహరించు కొనవలయును.

2) భవిష్యత్తులో సదరు విషయమై ఎటువంటి లావాదేవీలు వేయబోమని మరియు కార్పొరేషన్ వారి నుండి MoU ప్రకారము అన్ని నష్టపరిహారములు పొందివున్నామని తెలుపుచూ అఫిడవిట్ దాఖలు చేయవలయును.

సదరు పేరు మార్పు చేయు విషయమై ఎటువంటి కౌన్సిలు తీర్మానములు జరిగియుండలేదు. మరియు ఆర్.టి.సి.కాలనీ సొసైటీ మెంబర్లు, టీచర్స్ కాలనీ వారి నుండి ప్రస్తుతము ఉన్న ఫన్ టైమ్స్ రోడ్డు పేరును మార్పుచేయరాదని వారు సదరు రోడ్డు నిర్మాణపు వ్యయము నందు 30 శాతము అనగా రూ.22,00,000/- చెల్లించినామని తెలుపుచూ అర్జీని సమర్పించియున్నారు.

అందు పై సదరు విషయమును శాశ్వతముగా పరిష్కరించుటకు గాను, సదరు రోడ్డు పేరును మార్పు చేయు విషయము నందు తగు నిర్ణయము తీసుకొను నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-101440/2013)

13/261- విజయవాడ నగరపాలక సంస్థ నందు మేనేజరు 1 పోస్టు, రెవిన్యూ ఆఫీసర్ 1 పోస్టు మరియు అడిషనల్ అక్కౌంటెంట్ 1 పోస్టు ఖాళీలు కలవని మరియు ది. 31-1-2014 నాటికి ప్రస్తుతము అక్కౌంటెంట్‌గా పనిచేయుచున్న శ్రీ బి.వి.ఎస్.నాగరాజు స్వచ్ఛంద పదవీ విరమణ చేయుచున్నందున మరియొక పోస్టు ఖాళీ ఉండునని మరియు సదరు ఈ పోస్టులకు సూపరింటెండెంట్ కేడర్ నుండి సీనియారిటీ పై పదోన్నతి యివ్వవలసియున్నదని తెలియచేయుచూ, విజయవాడ నగరపాలక సంస్థలో ఉన్న 3 అసిస్టెంట్ కమీషనర్ల పోస్టులు కూడా ప్రస్తుతము ఖాళీగా ఉన్నందున సదరు పోస్టులకు మేనేజర్ / రెవిన్యూ ఆఫీసర్ / అక్కౌంటెట్లు ఫీడర్ పోస్టులయినందున సదరు 3 ఖళీలు కూడా రాబోవు ఖాళీలుగా పరిగణించి మొత్తము 7 ఖాళీలను భర్తీ చేయుటకుగాను ఉద్దేశించుచూ ఈ క్రింది ప్యానల్‌ను కౌన్సిల్ వారి పరిశీలనార్థము సమర్పించడమైనది.

| వరుస నెం. | పేరు | ఉద్యోగములో చేరిన తేది | సూపరింటెండెంట్ క్యాడర్‌లో చేరిన తేది | పుట్టిన తేది | సామాజిక స్థితి | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీ M.V. సుబ్బారావు | 6-12-1978 | 19-12-1996 | 27-12-1956 | OC (Brahmin) | SSC, Visaradha | శాశ్వతముగా ప్రమోషన్లు త్యజించటమైనది |
| 2 | శ్రీమతి A. నాగకుమారి | 3-8-1979 | 14-7-1997 | 1-5-1961 | OC (Kapu) | BA | అభియోగములు పెండింగులో కలవు |
| 3 | శ్రీమతి Ch. అనసూయదేవి | 1-4-1982 | 5-3-2007 | 5-3-1962 | OC (Vysya) | BA | అభియోగములు పెండింగులో కలవు |
| 4 | శ్రీ T. రాంగోపాల్ | 21-2-1977 | 29-10-1994 | 19-5-1958 | OC (Brahmin) | Interme-diate | |
| 5 | శ్రీ V. సుధాకర్ | 13-3-1984 | 5-5-2009 | 25-12-1957 | OC (Kamma) | B.Com. | |
| 6. | శ్రీ T. శ్రీనివాసరావు | 25-4-1984 | 5-5-2009 | 25-12-1957 | OC (Kamma) | B.Com. | |
| 7. | శ్రీ K.V. సత్యనారాయణ | 12-8-1980 | 5-5-2009 | 10-4-1960 | BC (B) | S.S.C. | |
| 8 | శ్రీమతి I. విజయలక్ష్మి | 20-12-1982 | 21-8-2009 | 25-12-1961 | BC (D) | B.A. | |
| 9. | శ్రీ B. సాంబశివరావు | 21-12-1982 | 15-5-2010 | 22-5-1957 | OC (Kapu) | Interme-diate | అభియోగములు పెండింగులో కలవు |
| 10. | శ్రీమతి B. లక్ష్మి | 12-12-1996 | 31-12-2010 | 15-6-1975 | ST (Yerukula) | Interme-diate | |

పై ఖాళీలను భర్తీ చేసుకొనుటకుగాను అనుమతిస్తూ కమీషనరు మరియు సంచాలకులు, పురపాలక శాఖ, హైదరాబాదు వారి లెటర్ నెం.2803/2011/K3, dt.30-12-2013 ను

పరిశీలనార్ధము ఉంచుచూ పై జాబితా నందలి సీరియల్ నెం.1 వారు ప్రమోషన్లు త్యజించియున్నారు. మరియు సీరియల్ నెం. 6 నందలి వారు యిప్పటికే డెప్యూటేషన్ పై కొవ్వూరు మున్సిపాలిటీ కమీషనరుగా పనిచేయుచున్నారు. కనుక ప్యానల్‌కు కావలసిన 8 మందికిగాను పై 10 మంది జాబితాను యివ్వడమైనదని కనుక మేనేజర్ / రెవిన్యూ ఆఫీసర్ / అక్కౌంటెంట్లు పోస్టుల ఖాళీలను భర్తీ చేయు నిమిత్తము ఆమోదము కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.(Rc.C1-2349/1993)

14/262- విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 17 ఆమోదించబడిన సూపరింటెండెంట్ల పోస్టులు కలవని సదరు పోస్టులను సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ వారికి ప్రమోషన్లు యిచ్చుట ద్వారా భర్తీ చేయవలసియున్నదని మరియు (1) శ్రీ వై. రాజేంద్రప్రసాద్, సూపరిటెండెంట్ ది.30-4-2013 న పదవీ విరమణ చేసిన కారణముగాను (2) శ్రీమతి ఝాన్సీ లక్ష్మి కుమారి, సూపరిటెండెంట్ గారు గ్రేడ్-II మున్సిపల్ కమీషనర్‌గా పదోన్నతిపై బదిలీ అయినందున (3) శ్రీ ఎల్. పార్ధసారధి, సూపరిటెండెంట్ గారు గ్రేడ్-II మున్సిపల్ కమీషనర్‌గా పదోన్నతిపై బదిలీ అయినందున (4) శ్రీ పి.సి. విజయ కుమార్, సూపరిటెండెంట్ గారు గ్రేడ్-II మున్సిపల్ కమీషనర్‌గా పదోన్నతిపై బదిలీ అయినందున మరియు (5) శ్రీ టి. శ్రీనివాసరావు, సూపరిటెండెంట్ గారు గ్రేడ్-II మున్సిపల్ కమీషనర్‌గా డెప్యుటేషన్ పై కొవ్వూరు మున్సిపాలిటీకి బదిలీ అయినందున మొత్తము 5 సూపరింటెండెంట్ల పోస్టులు ఖాళీ కలవని మరియు సూపరింటెండెంట్ల పోస్టుల నుండి మేనేజర్ / రెవిన్యూ ఆఫీసర్ / అక్కౌంటెట్లు పోస్టులకు ప్రస్తుతము ఉన్న 4 ఖాళీలను భర్తీ చేయుట ద్వారా మరొక 4 ఖాళీలు ఏర్పడునని తద్వారా మొత్తము 9 స్పష్టమైన ఖాళీలు ఉన్నవని తెలియచేయుచూ రాబోవు సంవత్సర కాలములో ప్రస్తుతము సూపరెంటెండెంటు శ్రీ యం.వి. సుబ్బారావు గారు ది.31-12-2014న పదవీ విరమణ చేయవలసియున్నందున మరియు ప్రస్తుతము ఖాళీగా ఉన్న 3 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులను భర్తీ చేయుట మూలముగా ఏర్పడబోయే 3 సూపరింటెండెంట్ల పోస్టులు కూడా కలుపుకొని మొత్తము 4 ఖాళీలు వచ్చే అవకాశము ఉన్నదని తెలియచేయుచూ మొత్తము 16 మందితో కూడిన ఈ క్రింది ప్యానల్‌ను సమర్పించడమైనది.

| వరుస నెం. | పేరు | పుట్టిన తేది | సీనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హాతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | శ్రీ పి. రామతీర్ధ | 4-1-1959 | 1-12-1995 | OC | SSC, ITI | అభియోగములు పెండింగులో కలవు. |
| 2 | శ్రీ పి. సంపత్ కుమార్ | 19-4-1957 | 1-12-1995 | BC (C) | BA | |
| 3 | శ్రీమతి పి. కళ్యాణి | 24-1-1961 | 11-7-1996 | OC | BA | అభియోగములు పెండింగులో కలవు |
| 4 | శ్రీ జె. నాగేంద్రరావు | 5-1-1957 | 8-8-1996 | BC (B) | B.A. | అభియోగములు పెండింగులో కలవు |
| 5 | శ్రీ సి. వెంకటేశ్వర రావు | 23-3-1962 | 27-12-1996 | BC (B) | B.Sc., MA., LLB., LLM | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| 6. | శ్రీ డి. వెంకటేశ్వర రావు | 14-3-1963 | 27-12-1996 | OC | B.Com., MA., | |
| 7. | శ్రీ బి. శ్రీనివాసరావు | 15-4-1965 | 27-12-1996 | BC (D) | B.Com., MA., | |
| 8 | శ్రీ కె.పి.కె. సంధ్యా | 7-5-1957 | 18-7-1997 | BC (C) | B.A. | |
| 9. | శ్రీ ఆర్.వి. మురళీధరరావు | 1-8-1960 | 26-8-2003 | OC | B.Com., | |
| 10. | శ్రీ జి. ఆంజనేయులు | 15-6-1959 | 25-8-2003 | SC | B.A., LLB., | అభియోగములు పెండింగులో కలవు |
| 11 | శ్రీ యం.డి. అస్లాం | 11-6-1958 | 1-9-2003 | OC | M.A., | |
| 12 | శ్రీమతి యం. విజయలక్ష్మి | 12-10-1962 | 25-8-2003 | OC | B.A., | |
| 13 | శ్రీ కె.వి. రమణ | 1-1-1962 | 25-7-2007 | OC | B.Com., | |
| 14 | శ్రీ ఎస్.జె.ఎల్. నరసింహారావు | 29-5-1959 | 25-7-2007 | OC | M.A., | |
| 15 | శ్రీ కె. రామమోహన రావు | 16-4-1956 | 30-7-2007 | OC | M.A., | |
| 16 | శ్రీ కె. లక్ష్మణరావు | 16-5-1957 | 25-7-2007 | SC | B.A. | |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన 17 సూపరింటెండెంట్ల పోస్టులకుగాను 3 పోస్టులకు SC సామాజిక వర్గ అభ్యర్థులు మరియు ఒక పోస్టునకు ST సామాజిక వర్గ అభ్యర్థి ఉండవలసియున్నదని, ప్రస్తుతము SC అభ్యర్థి ఒకరు ST అభ్యర్థి ఒకరు ఉన్నందున SC క్యాటగిరి నందు మరియొక 2 పోస్టులను భర్తీ చేయవలసియున్నదని అందులకుగాను SC క్యాటగిరికి కేటాయించబడిన రోస్టర్ పాయింట్ నెం. 27 మరియు 41 నందు భర్తీ చేయవచ్చునని ప్రస్తుతము 26వ రోస్టర్ పాయింట్ వద్ద నుండి ఖాళీల భర్తీ జరుగుచున్నందున 27వ స్థానమునందు అర్హత కలిగిన SC అభ్యర్థితో భర్తీ చేయుటకు మరియొక SC క్యాటగిరి పోస్టును 41 వ రోస్టర్ పాయింట్ చేరిన సమయములో భర్తీ చేయవచ్చునని సూచించుచూ పై పేర్కొనిన 16 మందితో కూడిన జాబితాలోను సీనియర్ అసిస్టెంట్ల జనరల్ ప్యానల్ ఆమోదము కొరకు మరియు సదరు ఖాళీలను భర్తీ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.(Rc.C1-2349/1993)

15/263- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ ప్రకటనల బోర్డులు అనగా హోర్డింగ్స్, పోల్‌యాడ్స్, బోర్డులు, ఆర్చిలు, బస్ షెల్టర్స్ మొదలయిన వాటిపై ప్రస్తుతము వసూలు చేయుచున్న “A“ క్లాసు, “B“ క్లాసు మరియు “C“ క్లాసు రోడ్డులలోని ప్రకటనల పన్ను టారిఫ్‌ను 20 శాతము పెంపుదల చేయుటకు ప్రతిపాదించడమైనది.

ప్రస్తుతము వసూలు చేయుచున్న ప్రకటనల పన్ను 20 శాతము పెంపుదలతో రూపొందించిన టారిఫ్ స్టేటుమెంటు దీనితో జతపరచడమైనది.

గతములో BRTS రోడ్డు, సత్యనారాయణపురం రోడ్డు "C" క్లాసు రోడ్డుగా ఉన్నది. సదరు రోడ్డును అభివృద్ధి చేసి BRTS రోడ్డు కారిడార్‌గా చేయడమైనది. సదరు రోడ్డును కూడా "A" క్లాసు రోడ్డుగా మార్పు చేసి ప్రకటనల హోర్డింగ్స్ మొదలయిన వాటి పై "A" క్లాసు, టారిఫ్ ప్రకారము ప్రకటనల పన్ను వసూలు చేయుటకు ప్రతిపాదించడమైనది.

కావున ప్రకటనల బోర్డులు, హోర్డింగ్స్ మొదలయిన వాటిపై వసూలుచేయు ప్రకటనల పన్ను టారిఫ్‌ను దీనితో జతపర్చిన స్టేటుమెంటు ప్రకారము 20 శాతము పెంపుదల పై వసూలు చేయుటకు మరియు BRTS రోడ్డును "A" క్లాసు రోడ్డుగా మార్పు చేసి సదరు "A" క్లాసు రేట్ల ప్రకారము ప్రకటనల పన్ను వసూలు చేయుటకు కౌన్సిలు వారి ఆమోదము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-163030/2010)

16/264- ప్రభుత్వం వారి మెమో నెం.2795/G2/2013, dt.22.02.2014 ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ యందు వివిధ శానిటరీ డివిజన్‌లలో సుమారుగా 3500 మంది డ్వాక్రా / సి.యం.ఇ.వై. వర్కర్లు శానిటరీ విధులను నిర్వహించుచున్నారు. ప్రభుత్వం వారి ఉత్తరులు నెం G.O RT. No.333, dt.07.03.2011 ప్రకారము రూ.6,700/- చొప్పున నెలకు ఒక పారిశుధ్య పనివానికి చెల్లించుట జరుగుచున్నది.

ప్రభుత్వం వారి మెమో నెం.2795/G2/2013, dt.22.02.2014 of the Principal Secretary to Government and Commissioner UPA MA & UD (G2) Department ప్రకారము అవుట్ సోర్సింగ్ శానిటరీ విధులు నిర్వహించు పనివారలకు వేతనము రూ.6,700/- నుండి రూ.8,300/-లకు పెంపుదల చేయుచూ ఉత్తర్వులు జారి చేసియున్నారు. సదరు ఉత్తర్వులు ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ శానిటరీ విధులు నిర్వహించు పనివారలకు వేతనము రూ.6,700/- నుండి రూ.8,300/-లకు పెంపుదలను ది.01.03.2014 నుండి అమలు చేయుటకు గాను మరియు సదరు ప్రభుత్వం వారి మెమోను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F15-4765/20003)

17/265- విజయవాడ నగరములో అభివృద్ధి పనులు చేపట్టు నిమిత్తము 2014-2015 ఆర్ధిక సంవత్సరమునకు 13వ ఆర్ధిక ప్రణాళిక కమీషన్ వారు రూ.2283.99 లక్షల రూపాయలు కేటాయింపులు చేయటమైనది. సదరు కేటాయింపుల నుండి ఈ క్రింది పనులను గుర్తించి చేపట్టుటకు కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | అంచనా విలువ రూ. లక్షలలో |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | W.D.-1 | 31వ డివిజను, కె.ఎల్.రావు నగర్ నందు నీటి సరఫరా నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు 110mm dia HDPE పైపు లైను వేయుట. | 1.65 |
| 2. | W.D.-1 | 27వ డివిజను, కరకట్ట సౌత్ క్రాస్‌రోడ్లులో నీటి సరఫరా నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు GI పైపులైను వేయుట. | 3.80 |
| 3. | W.D.-1 | గాంధీ బావి బూస్టర్ మరియు శ్రీనివాస్ మహల్ బూస్టర్ ఏరియాలలో ఇంటర్ కనెక్షన్‌లు యిచ్చుటకు. | 5.00 |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 4. | W.D.-1 | 27వ డివిజను, ఉప్పరవాగు బ్రహ్మయ్య వీధి నందు పాడైపోయిన పైపు లైను స్థానములో GI పైపు లైను వేయుటకు. | 7.50 |
| 5. | P.D.-3 | వన్ టౌన్ కాటూరి వారి వీధిలో సీవర్ లైన్లు మరియు ఇంటర్ కనెక్షన్లు వేయుట కొరకు. Rc.No.TCE-145784/2013 | 8.33 |
| 6. | W.D.-1 | 29వ డివిజను, ప్రజాశక్తి నగర్‌లో నీటి సరఫరా నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు 110mm dia HDPE పైపు లైను వేయుట. | 8.50 |
| 7. | W.D.-1 | 33వ డివిజను, ఫోర్ పిల్లర్ జంక్షను నుండి టన్నెల్ రోడ్డు జంక్షన్ వరకు అంబేద్కర్ రోడ్డు వెంబడి హిల్ ఏరియా లో నీటి సరఫరా నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు 110mm dia HDPE పైపు లైను వేయుట. | 8.50 |
| 8. | W.D.-1 | ఫ్రైజర్‌పేట హిల్ ఏరియా, టేనర్‌పేట హిల్ ఏరియా, లంబాడిపేట హిల్ ఏరియా, వించిపేట హిల్ ఏరియా మరియు గొల్లపాలెం గట్టు హిల్ ఏరియాల నందు నీటి సరఫరా నెట్ వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు. | 8.76 |
| 9. | W.D.-1 | 28వ డివిజను, పోలీసు కాలనీ, మిల్క్ కాలనీ, టెలిఫోన్ కాలనీలలో నీటి సరఫరా నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు 110mm dia HDPE పైపు లైను వేయుట. | 9.60 |
| 10. | W.D.-1 | 29వ డివిజను, ఉర్మిళా నగర్ క్రాస్‌రోడ్లలో నీటి సరఫరా నెట్ వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు 65mm dia GI పైపు లైను వేయుట. | 10.50 |
| 11. | W.D.-1 | 29వ డివిజను, రోటరీ నగర్ మరియు మిదులానగర్ లో నీటి సరఫరా నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు 110mm dia HDPE పైపులైను వేయుట. | 11.94 |
| 12. | W.D.-1 | 40వ డివిజను టెలిఫోన్ ఎక్స్చేంజి వెనుకవైపున D.I. పైపులైను వేయుటకు | 13.13 |
| 13. | P.D.-3 | వన్ టౌన్ పాడి వారి వీధిలో సీవర్ లైన్లు మరియు ఇంటర్ కనెక్షన్లు వేయుట కొరకు. Rc.No.TCE-145789/2013 | 14.00 |
| 14. | W.D.-1 | 29వ డివిజను, స్టీల్ యార్డు లో నీటి సరఫరా నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుటకు 110mm dia HDPE పైపులైను వేయుట. | 16.50 |
| 15. | P.D.-3 | వన్ టౌన్ కాన్వెంటు వారి వీధిలో సీవర్ లైన్లు మరియు ఇంటర్ కనెక్షన్లు వేయుట కొరకు. Rc.No.TCE-145790/2013 | 19.50 |
| 16. | P.D.-3 | వన్ టౌన్ తారాపేట ఏరియాలో సీవర్ లైన్లు మరియు ఇంటర్ కనెక్షన్లు వేయుట కొరకు. Rc.No.TCE-145791/2013 | 20.50 |
| 17. | W.D.-1 | 25వ డివిజను హెడ్ వాటర్ వర్క్సు ఎదురు హిల్ ఏరియా నందు స్టార్మ్ వాటర్ డ్రయిన్ నిర్మించుట. | 25.00 |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 18. | P.D.-3 | వన్ టౌన్ సుబ్బరామయ్య వారి వీధిలో సీవర్ లైన్లు మరియు ఇంటర్ కనెక్షన్లు వేయుట కొరకు. Rc.No.TCE-145787/2013 | 28.79 |
| 19. | W.D.-1 | కబేళా రోడ్డు మరియు అంబేద్కర్ రోడ్డు జంక్షన్‌లలో కల్వర్టుల నిర్మాణము. | 30.00 |
| 20. | P.D.-3 | వన్ టౌన్ ఆర్.ఆర్.అప్పారావు వారి వీధిలో SWG & RCC సీవర్ లైన్లు మరియు ఇంటర్ కనెక్షన్లు వేయుట కొరకు. Rc.No.TCE-145785/2013 | 34.00 |
| 21. | W.D.-2 | పంపింగ్ మెయిన్, డిస్ట్రిబ్యూషన్ మెయిన్లు మరియు రిజర్వాయర్ల దగ్గర సరియగు DI/DF స్లూయిస్ వాల్వులు మరియు ఎయిర్ వాల్వులు ఏర్పాటు చేయుటకు. | 40.00 |
| 22. | W.D.-2 | ఆంధ్రరత్న రోడ్డులో పాత 400mm dia RCC పైపు మరియు 355, 315mm dia HDPE పైపు లైన్ల స్థానములో క్రొత్తవి ఏర్పాటు చేయుట. | 40.00 |
| 23. | W.D.-1 | ఫైర్ స్టేషన్ నుండి నాగమ్మ సత్రం వరకు కె.టి.రోడ్డు వెంబడి స్టార్మ్ వాటర్ డ్రయిన్ నిర్మించుట. | 42.59 |
| 24. | W.D.-1 | చిట్టినగర్ జంక్షన్ నుండి కె.ఎల్.రావు పార్కు రోడ్డు వరకు కె.టి.రోడ్డు వెంబడి 300mm D.I. పంపింగ్ మెయిన్ వేయుటకు. | 50.00 |
| 25. | W.D.-1 | UGD నెట్‌వర్కునకు, భవానీపురం ఏరియాలో SWG పైపులకు రైడర్ లైన్లు వేయుటకు. | 50.00 |
| 26. | W.D.-1 | కాళేశ్వరరావు మార్కెట్ నుండి మెయిన్ కెనాల్ వరకు డైవర్షన్ ఛానల్ పొడిగించుట. | 65.50 |
| 27. | W.D.-1 | హెచ్.బి. కాలనీ, న్యూ బ్లాకుల నుండి డ్రయినేజి పంపింగ్ స్టేషన్ వరకు స్టార్మ్ వాటర్ డ్రయిన్ నిర్మించుట. | 75.00 |
| 28. | W.D.-1 | RTC వర్కుషాపు రోడ్డులో రామమోహన ఎన్‌క్లేవ్ నుండి NH రోడ్డు వరకు రెండు వైపులా స్టార్మ్ వాటర్ డ్రయిన్ నిర్మించుట. | 95.00 |
| 29. | W.D.-2 | ఆంధ్రప్రభ కాలనీ రిజర్వాయరుకు పంపింగ్ మెయిన్ వేయుట కొరకు | 100.00 |
| 30. | W.D.-2 | చిట్టూరి విశ్వేశ్వరయ్య పార్కు నుండి హనుమాన్ పేట బ్రిడ్జి వరకు పాత 800mm dia PSC పంపింగ్ మెయిన్ తీసివేసి 800mm dia DI పైపు వేయుట కొరకు | 189.00 |
| 31. | W.D.-2 | హనుమాన్ పేట బ్రిడ్జి నుండి కేదారేశ్వరపేట రిజర్వాయరు వరకు 500mm dia DI పంపింగ్ మెయిన్ వేయుట కొరకు | 332.00 |
| 32. | W.D.-3 | గంగిరెద్దుల దిబ్బ 46 MLD WTP మైత్రీనగర్ రోడ్డు జంక్షను నుండి పంటకాలువ రోడ్డు జంక్షను వరకు 700mm dia గ్రావిటి DI పైపు లైను వేయుటకు. | 900.00 |
| | | SLB కొరకు | 5.00 |
| | | DEABAS కొరకు | 14.40 |
| | | **Total** | **2283.99** |

అందుచేత 13వ ఆర్థిక ప్రణాళిక కమీషన్ వారు కేటాయించిన రూ.2283.99 లక్షల విలువగల పైన తెలిపిన 32 అభివృద్ధి పనులకు వార్షిక అభివృద్ధి ప్రణాళిక ఆమోదము కొరకు కమీషనరు మరియు సంచాలకులు, పుర పరిపాలిక శాఖ, హైదరాబాదు వారికి లేఖ వ్రాయుటకు కౌన్సిలు వారి అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.V1-144469/2010)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**పు ర ప రి పా ల నా శా ఖ**

శ్రీ టి.రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.28-02-2014 న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

**ది.28-02-2014న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/249 నుండి 8/256 వరకు | ఆమోదించటమైనది. |
| 9/257 | రికార్డు చేయడమైనది. |
| 10/258 మరియు 11/259 | ఆమోదించడమైనది. |
| 12/260 | సంబంధిత వ్యక్తులతో సంప్రదింపులు జరిపిన పిదప పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 13/261 నుండి 17/265 వరకు | ఆమోదించడమైనది. |

సం./- టి.రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎం. రఘునందనరావు,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //